# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 3 డిసెంబర్ 2023 8 పేజీలు



## ఎన్నికల సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి




2లో...

# నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలలో అభ్యర్థులు నామినేషన్, ప్రచారం, పోలింగ్ ప్రక్రియ పూర్తి కావడంతో అభ్యర్థుల భవితవ్యం ఈవిఎం బాక్సలలో భద్రంగా ఉండగా, నేడు ఆదివారం గెలుపు ఎవరిదో తేలనుంది. గత రెండు నెలల నుండి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసే వారు టిక్కెట్లకై తీవ్ర ప్రయత్నాలు చేసిన ఆయా పార్టీల అధిష్టానం సర్వేలు చేసి ట్కికెట్లు ఇచ్చే వారికే అందజేసినారు. టిక్కెట్ వస్తుందని కొందరు అభ్యర్థులు వాళ్ల మిత్రులను, శ్రేయోభిలాషులను కలిసి టిక్కెట్ మాకే వస్తుంది కొంత డబ్బు పరంగా సహాయం చేయాలి, తీవ్ర ప్రయత్నాలను చేశారు. కాని టిక్కెట్ రాక పోవడంతో తీవ్ర నిరసనకు గురయ్యారు. జగిత్యాల జిల్లాలో మూడు నియెజకవర్గాలు ఉన్నాయి. జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థిగా వైద్యులు సంజయ్ కుమార్, బిజెపి అభ్యర్థిగా వైద్యురాలు భోగ శ్రావణిలు కాగా, కొరుట్ల అభ్యర్థులుగా బిజెపి అభ్యర్థిగా నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్, కాంగ్రెస్ జువ్వాడి నర్సింగారావు, బిఆర్ఎస్ అభ్యర్థిగా వైద్యులు కల్వకుంట్ల సంజయ్, అలాగే ధర్మపురి అభ్యర్థులుగా కాంగ్రెస్ అభ్యర్థి వడ్లూరి లక్ష్మణ్ కుమార్, బిఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, బిజెపి అభ్యర్థిగా ఎస్ కుమార్‌లు టిక్కెట్ పొంది తీవ్ర స్థాయిలో ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేసుకున్నారు.



గెలుపుపై ఎవరి ధీమా వారిదే

అంతు చిక్కని ఓటర్ నాడి

ఎవరు గెలిచినా 5 నుండి 8 వేల లోపు ఆధిక్యంతోనే విజయం

అభ్యర్థుల గెలుపులపై బెట్టింగులు

2 లో..

## ఇద్దరు మావోయిస్టు సభ్యుల అరెస్ట్



8లో...

**రూ.1.50లక్షల నగదు, పలు కార్డులు, మొబైల్స్ స్వాధీనం**

**వివరాలను వెల్లడించిన పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో/గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధి ఇందారం గ్రామంలోని ఓ ఇంట్లో ఇద్దరు మావోయిస్టు పార్టీ సాంకేతిక నిపుణుల టీం సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

**కౌంటింగ్ సెంటర్ వద్ద భారీగా భద్రత ఏర్పాట్లు**

**పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు**

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 02, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తంగళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వేదికగా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ఆదివారం చేపట్టనున్నారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది.



2 లో..

# రామగుండంలో గెలుపు ఎవరిదో తేలేది నేడు

**- పోటీలో 23 మంది అభ్యర్థులు, ఇద్దరి మధ్యనే పోటీ**
**- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల 144 సెక్షన్**

గోదావరిఖని, ప్రభాతవార్త.





రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో రామగుండం నుంచి గెలిచిన అభ్యర్థి ఎవరనేది తేలేది నేడు అని ఇక్కడ ఉత్కంఠ భరితంగా తయారైంది. రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలోని ఈవిఎంలను, మంథని నియోజక వర్గంలోని ఈవిఎంలను రామగిరి మండలం సెంటనరీకాలనీలోని జెఎన్‌టియు కళాశాలలో పోలీసులు భద్రంగా ఉంచారు. పోలీసుల వలయంలో ఉన్న ఈ ఈవిఎంలను ఆదివారం నాడు ఉదయం తెరిచి లెక్కిస్తారు. అప్పటి వరకు పోటీలో ఉన్న నాయకులందరికీ ఈ టెన్షన్ తప్పదు. ఇక రామగుండంలో పోటీలో ఉన్నది 23 మ ంది అభ్యర్థులు కాగా అందులో ప్రధానంగా ఇద్దరి మధ్య పోటీ ఉన్నట్లు ప్రజలు తేలుస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ ఉన్నట్లు ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారు. ఇక మూడవస్థానం, నాల్గవ స్థానం గురించి కూడా చర్చ జరుగుతుంది. ప్రతి ఇంట్లో ఎక్కడ నలుగురు కలిసిన ఇదే ముచ్చట నడుస్తుంది. అయితే గెలుపు అనేది ఎవరైనా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. పట్టణంలో నలుగురు కలిసి ఉండకూడదని, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని పోలీసుల నిషేధాజ్ఞలు జారీ చేశారు. నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ శాంతి భద్రతల దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకోవాలనే నిర్ణయంతో గోదావరిఖని పోలీసులు ఉన్నట్లు సమాచారం.

# నేడే అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

**- అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ**
**- ఓటర్ తీర్పుపై సర్వత్రా ఆసక్తి**

వేములవాడ, ప్రభాతవార్త.






వేములవాడ నియోజక వర్గం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గత గురువారం ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్‌కు సంబంధించి ఓట్ల లెక్కింపు ఆదివారం జరుగనుంది. నియోజక వర్గంలో ఓట్ల లెక్కింపునకు జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలం బద్దెన్నపల్లి గురుకుల పాఠశాలలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రధానంగా బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిఎస్‌పి పార్టీలు హోరాహోరీగా తలపడ్డాయి. బద్దెనపల్లిలో మూడు రోజులుగా గట్టి పోలీసు బందోబస్తు మధ్య భద్రంగా ఉంచిన ఈవిఎంలను నేడు అభ్యర్థులు ఏజంట్ల సమక్షంలో తెరిచి ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం కల్లా పూర్తి కానుంది. జిల్లాలోని రెండు నియోజక వర్గాలకు చెందిన అభ్యర్థుల ఓట్ల లెకి ్కంపు ఒకే చోట జరుగనున్న నేపథ్యంలో ఆయా నియోజక వర్గాలు, పార్టీలకు చెందిన అభ్యర్థుల అనుచరులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గుమి కూడే అవకాశం ఉండటంతో పాసులు ఉన్న వారికి మాత్రమే లోపలకు వెళ్లేందుకు అనుమతిస్తూ గట్టి చర్యలు తీసుకున్నారు. కళాశాల వద్ద ఎటూ చూసిన పోలీసు భద్రతను పెంచారు. ఓట్ల లెక్కింపుతో ప్రధానంగా అభ్యర్థులు, మద్ధతుదారుల్లో ఉత్కంఠ నెలకొంది.

**ఓటరు తీర్పుపై సర్వత్రా ఆసక్తి...**

నాలుగు ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు నువ్వా, నేనా అనేలా తలపడినందుకు గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఓటర్లు కాంగ్రెస్ పార్టీ వైపు కొంత మొగ్గు చూపారని సర్వేలు చెప్పడం, మరికొన్ని సర్వేలు హంగ్ అని తేల్చడంతో ఓటర్ల తీర్పుపై ఆసక్తి ఏర్పడింది. ఇక జిల్లాలోని రెండు నియోజక వర్గాలకు చెందిన ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజక వర్గంలో ప్రధానంగా అభ్యర్థుల గెలుపు ఓటములపై భారీ బెట్టింగ్ జరిగినట్లు సమాచారం. బె ట్టింగ్ రాయుళ్ల ఫోన్ల ద్వారా బెట్టింగ్ నిర్వహిం చుకొని, నగదును చేతులు మార్చు కున్నట్లు తెలుస్తోంది. ఉదయం 8గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుండటంతో 11 గంటల కల్లా గెలుపు ఓటములపై ఒక అంఛనా వచ్చే అవకాశం ఉంది. ఓట్ల లెక్కింపు నిర్వహనకు సంబంధించి ఎన్నికల సిబ్బందికి అన్ని విధాలుగా శిక్షణ ఇచ్చారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో కౌంటింగ్ కేంద్రంతోపాటు ఫలితాల వెల్లడి తర్వాత గెలిచిన అభ్యర్థులు, మద్ధతుదారులు విజయోత్సవ ర్యాలీలు పెద్ద ఎత్తున నిర్వహించకుండాకట్టడి చేసేలా ఎక్కడికక్కడ శాంతి భద్రతలపై నిఘా ఉంచారు.

# పరిశ్రమల యాజమాన్యాలకు కాలుష్య నియంత్రణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలోని ప్రజలను కాలుష్య కోరల్లోకి నెట్టిన వివిధ పరిశ్రమల యాజమాన్యాలకు, పాలకులకు, సంబంధించిన శాఖ అధికారులకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ జాతీయ కాలుష్య నియంత్ర దినోత్సవ శుభాకాంక్షలను ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖనిలో మెగా ఓసిపి 5తో బ్లాస్టింగ్లు, దుమ్ము, దూళి, విష వాయువులతో, పేలుళ్లతో పారిశ్రామిక ప్రాంతాన్ని స్మశానంగా మార్చి వినాశనం చేయడానకి పూనుకున్న సింగరేణి యాజమాన్యంకు, తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యంగా ఓసిపి 5పి ఆపుతానని చెప్పిన రామగుండం తాజా మాజీ ఎమ్మెల్యేకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రామగుండం ప్రాంతాన్ని పూర్తి కాలుష్యమయంగా చేసున్న ఆర్ఎఫ్‌సిఎల్ ఫ్యాక్టరీ, ఎన్టీపీసీ యాజమాన్యంకు ఆయన జాతీయ కాలుష్య నియంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. చివరగా రామగుండం నగర పాలక సంస్థలో కనీసం డంప్ యార్డ్ లేక గోదావరి నది తీరాన సమ్మక్క సారలమ్మ గుడి దగ్గర రోజు 150 మెట్రిక్ టన్నుల చెత్తను కాలుస్తూ భయంకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్న రామగుండం నగర పాలక సంస్థకు కాలుష్య నియంత్రణ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు.

# వేములవాడలో అగ్నిప్రమాదం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో శనివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. భగవంత్‌రావు నగర్‌లో వ్యాన్‌లో ఉన్న గడిపై విద్యుత్ తీగ తెగిపడటంతో ఈ సంఘటన చోటు చేసుకుంది. విద్యుత్ తీగ తెగి గడ్డిపై పడటంతో మంటలు అంటుకున్నాయి. ఆ వెంటనే ఒక్కసారిగా మంటలు భారీగా చెలరేగాయి. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకున్నారు. మంటలు మరింత చెలరేగకుండా అగ్నిమాపక సిబ్బంది మంటలను అరికట్టారు. దీంతో పెను ప్రమాదం తప్పి అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



## పెద్దపల్లి వార్త

# ఈ నెల 5, 6న రాష్ట్ర స్థాయి జూడో పోటీలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ఈ నెల 5, 6న రాష్ట్ర స్థాయి జూడో పోటీలు పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో క్రీడలకు శ్రీకారం చుట్టామని జిల్లా జూడో సంఘం అధ్యక్షుడు, ఇండియన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ అన్నారు. శనివారం స్థానిక ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆత్మ స్థైర్యానికి, ఆత్మ విశ్వాసానికి జూడో క్రీడ దోహద పడుతాయని, సబ్ జూనియర్ విభాగంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు, 50 మంది కోచ్‌లు, మెనేజర్‌లు, రెఫరీలు హాజరు కానున్నట్లు తెలిపారు. హాజరైన క్రీడాకారులందరికీ ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. బాల బాలికల విభాగాల్లో మొత్తం 18 వెయిట్ కేటగిరిలలో మొత్తం 72 పతకాలకు పోటీ జరుగనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించిన క్రీడాకారులను ఈ నెల 15 నుంచి 18 వరకు కేరళ రాష్ట్రంలోని కోచిలో జరుగనున్న జాతీయ స్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జూడో పోటీలకు కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. ఇక్కడి క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటి ఉమ్మడి కరీంనగర్ కీర్తిని దశ దిశలో చాటుతున్నారని అన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల విజయవంతానికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇండియ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా, సుల్తానాబాద్ మండల క్రీడా సమాఖ్య కార్యదర్శి దాసరి రమేష్, మాజీ ఎస్‌జిఎఫ్ కార్యదర్శి అంతటి శంకరయ్య, పెద్దపల్లి జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ బాధ్యులు బైరగోని రవీందర్, కుమార్ కిషోర్, పిఈటిలు ఇక్బాల్, సత్యనారాయణ, శివలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఈ నెల 6న గోదావరి హారతి కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త.



కార్తీక మాసంలో నిర్వహించే గోదావరి హారతి కార్యక్రమం ఈ నెల బుధవారం 6వ తేదీ సాయంత్రం 5గంటలకు గోదావరిఖనిలోని సమ్మక్క సారలమ్మ ఘాట్ వద్ద నిర్వహించనున్నామని గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకట రమణ ఒక ప్రకటనలో తెలిపారు. 12 సంవత్సరాలుగా దార్మిక సంస్కృతిని బావితరాలకు చాటి చెప్పేందుకు గాను గోదావరి తీరంలో పూర్వ ప్రాచీన వైభవాన్ని కొనసాగించేందుకు ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు గాను పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై గోదావరి మాత ఆశీస్సులు తీసుకోవాలని అన్నారు.

# టెన్షన్.. టెన్షన్.. సర్వత్ర ఫలితాల కోసం అటెన్షన్

**- బూత్‌ల వైస్‌గా అభ్యర్థుల గాలిలో లెక్కలు.. ఎవరికి వారే గెలుపు ధీమా**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** నవంబర్ 30 గురువారం జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో అభ్యర్థులు గెలుపు, ఓటములపై ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎవరికి వారే.. తమ అనుమాయులతో.. అంతరంగిక వ్యక్తులతో గ్రామాల వారిగా, మున్సిపాలిటీలోని వార్డుల వారిగా పోలైన ఓట్ల శాతాన్ని బట్టి వారి వారి ఇండ్లలో గత మూడు రోజులుగా లెక్కల్లో మూడు పార్టీల నేతలు తలామునకలు అవుతున్నారు. గడియ గడియకు అనేక కోణాల నుండి ఓట్లు పోలైన సరళిని బట్టి ఎవరికి మేలు జరుగుతుందోనన్న ఆలోచనలతో "బలగం" సినిమాలో "కాకి" కోసం ఎదురుచూసినట్లు ఫలితాల కోసం అంతా టెన్షన్.. టెన్షన్.. సర్వత్ర ఆదివారం వెలువడే ఫలితాల కోసం అటెన్షన్‌తో ఎదురుచూస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ 109 గ్రామాలలో మొదట మందకోడిగానే సాగింది. మధ్యాహ్నం మూడు గంటల వరకు నియోజకవర్గంలో అధికారులు వెల్లడించిన పోలింగ్ శాతం కేవలం 55శాతం మాత్రమే. 3గంటల తర్వాత కొన్ని గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. 5గంటల లోపు ఓటు వేయడానికి లైన్లలో ఉన్న ఓటర్లను అధికారులు రాత్రి 7.30 గంటల వరకు ఓటు వేయడానికి అనుమతించడంతో ఒక్కసారిగా నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో ఓట్ల సరళి శాతం పైపైకి ఎగబాకింది. దీనితో 80.16 శాతం పోలింగ్ నమోదు కావడంతో చివరి మూడు గంటల్లో సాగిన పోలింగ్ ఏ రాజకీయ పార్టీవైపు మొగ్గు చూపిందన్న దానిపై సర్వత్ర అటు రాజకీయ పార్టీల నేతలు, మూడు పార్టీల కార్యకర్తలు, రాజకీయ పార్టీల విశ్లేషకులు తర్జన, భర్జనలు జరుపుతున్నారు. 2004 నుండి హుజురాబాద్ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికలకు, నిన్న 2023 నవంబర్ 30న జరిగిన ఎన్నికలకు అనేక తారతమ్యాలు ఉన్నాయి. ఒకప్పుడు ఎన్నికల్లో ఎవరికి వారే బాహాటంగా ఎన్నికలకు రెండు, మూడు రోజుల ముందు ఓటర్లను ఏదో విధంగా ప్రలోభపెట్టి తృణమో.. పణమో చెల్లించేవారు. అలాంటిది ఈ సారి జరిగిన ఎన్నికలలో మూడు రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎవరెవరు ఎంత మొత్తంలో నగదు చెల్లిస్తున్నారో.. అన్న దానిపై 29వ తారీఖు మధ్యాహ్నం వరకు ఒకరిపై ఒకరు నిఘాలు వేసి, వారి పార్టీలకు చెందిన కోవర్టుల ద్వారా ఎవరికి వారే తెలుసుకున్నారే తప్ప.. గడిచిన 15రోజులుగా చాపకింద నీరులాగా, ఒక రాజకీయ పార్టీకి చెందిన పోల్ మేనేజ్‌మెంట్‌లో ఆరితేరిన ఆ రాజకీయ పార్టీ నేతలు పెద్ద మొత్తంలో కోట్లాది రూపాయలు చీమ చిటుక్కుమన్న శబ్దం కాకున్న 5మండలాల పరిధిలోని 109 గ్రామాల పరిధిలో కుడి చేతిది,.. ఎడమ చేయికి తెలియకుండా పోల్ మేనేజ్‌మెంట్ చేసిన విషయం రాజకీయ వర్గాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. రహస్యంగా మంతనాలు జరిపిన ఆ పార్టీకి చెందిన నేతలు 5మండలాల పరిధిలో ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఇతత్ర సిబ్బందిని రైస్‌మిల్లులు, కాటన్ మిల్లులు, జిన్నింగ్ మిల్లులు, వ్యవసాయ మార్కెట్, లారీ ట్రాన్స్‌పోర్టులు, హోటళ్లు, హోల్‌సేల్ కిరాణషాపులు, బట్టల షాపులు, బార్లు, సినిమా థియేటర్లలో పనిచేస్తున్న అన్ని స్థాయిలలో ఉన్న కార్మికులకు, కుల సంఘాలకు ఆ ఒక్క రాజకీయ పార్టీ మినిమం 2000 రూపాయల నుండి లక్షలాది రూపాయలు పంపిణీ చేసినట్లు విశ్వాసనీయ



వర్గాలు తెలిపాయి. 27వ తేదినాటికే సొమ్ములు ముట్టజెప్పినట్లు రాజకీయ వర్గాలు బాహటంగా పేర్కొంటున్నాయి. ఈ విషయంపై ప్రభాతవార్త పలు వర్గాలను ప్రశ్నించగా వారు మాకు సహాయం చేయాలని, చేసారని సమాధానం ఇచ్చారు. ఈ క్యాడర్‌లో, ఆ సంస్థలో పనిచేస్తున్న సుమారు 2, 3 వేల మంది ఆ రాజకీయ పార్టీకి అనుకూలంగా పనిచేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. తీర ఎన్నికల సమయం దగ్గర పడడంతో మూడు ప్రధాన రాజకీయ పార్టీల వారు ప్రజల దృష్టిలో కేవలం 500 రూపాయల చొప్పున ఓటుకు ముట్టజెప్పడానికి సిద్ధమై వాటిని పంపిణీ చేయడంలో ఆ ఒక్క రాజకీయ పార్టీ తప్ప మిగతా పార్టీలు 60శాతం మాత్రమే పంపిణీ చేయగలిగారు. ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ఇద్దరు ప్రధాన వ్యక్తులు రైస్, కాటన్ ఇండస్ట్రిలకు చెందిన ఇద్దరు ప్రధాన వ్యక్తులు ఆ వర్గాలను మేనేజ్ చేయడంలో కృతకృత్తులయ్యారు. ఆ పార్టీ మాత్రం తమ విజయాన్ని పోల్ మేనేజ్‌మెంట్ మీదనే దృష్టి సారించి విజయం కోసం టెన్షన్.. టెన్షన్‌గా ఎదరుచూపులు చూస్తుంది. మిగత రెండు రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, వారి అనుచరులు పూర్వ కాలం తల్లిదండ్రులు తిప్పన్ని.. కొండపర్తికి పంపిన విధంగా.. పోల్ మేనేజ్‌మెంట్ చేయడంలో విఫలమయ్యారని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏదిఎమైనప్పటికి హుజురాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ జరిగి మూడు రోజులు అయినప్పటికి ఈరోజు ఆదివారం ప్రకటించే ఫలితాల కోసం.. టెన్షన్.. టెన్షన్‌గా.. మూడు పార్టీల అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. మూడు రాజకీయ పార్టీలలోని ముగ్గురు ప్రధాన అభ్యర్థులు నేను గిన్ని వేల మెజార్టీతో గెలుస్తానని బాహటంగా చెప్పలేకపోతున్నారంటే.. త్రిముఖ పోటీ ఎంత ఉత్కంఠ బరితంగా ఉందన్న విషయం రాజకీయ వర్గాలకు అంతుచిక్కడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నప్పటికి ఆ పవనాలను ఆ పార్టీ క్యాష్ చేసుకోవడంలో కొంత మేరకు విఫలమైందని చెప్పాలి.. ఆ గాలిలో హుజురాబాద్‌లో సైతం బయటపడుతానన్న ఆశలో అటెన్షన్‌గా ఎదురుచూస్తున్నారు. మరో రాజకీయ పార్టీ రెండు చోట్ల నాలుగు అడుగులు వేసి పోటా పోటీ పోరాడడంతో స్వల్ప మెజార్టీతోనన్న బయట పడుతామన్న ఆశల్లో మునిగితేలుతుంది. మరో రాజకీయ పార్టీ అడుగుపెట్టని గ్రామం లేదు.. మొక్కని గడపలేదు.. ఎక్కని మెట్టులేదు.. ఆశించకుండా వదిలిపెట్టని ఓటర్ లేదు. అందరిని ఓట్లు అశిస్తూ ఆ ఒక్క ఓటుతోనన్న గెలుస్తానన్న ధీమాతో టెన్షన్.. టెన్షన్..గా ఎదురుచూస్తూ.. అటెన్షన్‌గా ఫలితాల కోసం పడిగాపులు కాస్తున్నారు.

## ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం పటిష్ట బందోబస్తు

**- ఓట్ల లెక్కింపు సందర్బంగా నేడు ఉదయం 6 గంటల నుండి**

**- సోమవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల బ్యూరో/ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్బంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.ఓట్ల లెక్కింపు సందర్బంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత నిర్వహిస్తున్నామని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేస్తున్నామని అన్నారు.ఈ యొక్క 144 సెక్షన్ రేపు ఉదయం 6 గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు.144 సెక్షన్ అమలులో ఉన్నప్పుడు ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం, సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధమని వాటిని నిర్వహించకూడదని తెలిపారు. రేపు ఉదయం వరకు పోలీసులు కౌంటింగ్ అధికారులు సిబ్బంది విధులలో ఉంటారని స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రమైన విఆర్‌కె కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్,బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు, ఎజెంట్లు, లెక్కింపునకు నా హాజరు అయే అదికారులు, నిషేదిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు,లైటర్,ఇంక్ బాటల్స్,పేలుడు కారణం అయే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు.తనిఖీలు చేసే సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందని అన్నారు.



**వాహనదారులకు ముఖ్య గమనిక :** ఆదివారం నాడు వికెఆర్ కళాశాల యందు అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కలదు.కావున ఉదయం 6 గంటల నుండి ఎన్నికల కౌంటింగ్ ముగిసేందుకు జనరల్ ట్రాఫిక్,సామాన్య ప్రజలకు ఈ రోడ్డు మార్గం నుండి అనుమతించబడదు.ఈ సందర్బంగా విఆర్‌కె కాలేజి వెళ్లే మార్గాల నుండి ప్రవేశం లేదు.కరీంనగర్ నుండి జగిత్యాలకు వచ్చే వాహనాలను నూకపల్లి ఎక్స్ రోడ్ వద్ద మల్లింపు చేసి రామన్నపేట పోతారం మీద జగిత్యాలకు దారి మళ్లించడం జరుగుతుంది.జగిత్యాల నుండి కరీంనగర్‌కు వెళ్లే భారీ వాహనాలను ధరూర్ బైపాస్ మీదుగా గొల్లపల్లి,ధర్మారంకు దారి మళ్లీంచడం జరుగుతుంది.అదే విధంగా జగిత్యాల నుండి కరీంనగర్‌కు వెళ్లే ఇతర వాహనాలను నూకపల్లి డబుల్ బెడ్‌రూం మీదిగా మల్యాల ఎక్స్‌రోడ్‌కు వాహనాలను దారి మళ్లించడం జరుగుతుంది. కౌంటింగ్ సంబంధించిన విధులు నిర్వహణ కోసం వచ్చే వాహనదారులు తమకు కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే తమ వాహనాలను పార్కింగ్ చేయగలరు.

**ఓట్ల లెక్కింపు దృష్ట్యా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు...**

## మండలంలో 144 సెక్షన్ విధింపు

**- చిగురుమామిడి మండల ఎస్సై బండి రాజేష్**

చిగురుమామిడి, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆదివారం రోజున జరగనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఓట్ల లెక్కింపు సజావుగా సాగేలా తీసుకునేటువంటి పోలీస్ శాఖ ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఉత్తర్వుల మేరకు చిగురుమామిడి మండలంలో 144 సెక్షన్ ఆఫ్ సి.ఆర్.పి.సి అమలు చేస్తున్నట్లు ఎస్సై బండి రాజేష్ శనివారం రోజున విలేకరులతో తెలిపారు. వీరు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 6గంటల నుండి సోమవారం ఉదయం 6గంటల వరకు ఈ 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఈ ఉత్తర్వుల ప్రకారం ఐదుగురికి మించి ప్రజలు గుమి కూడరాదని, ఏదైనా చట్టపరిధిలోని కారణం చేత సమావేశ పడవల్సిన అవసరం ఏర్పడితే సంబంధిత అధికారి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ఉత్తర్వుల ప్రకారం విధించిన 144 సెక్షన్‌ను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## రాజన్నను దర్శించుకున్న సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి రాజమౌళి




**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శనివారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ రాజమౌళి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండలంలో అర్చకులు వేద ఆశీర్వచనం ఇవ్వగా ఆలయ పర్యవేక్షకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

**- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో/గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద అన్ని రకాలుగా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు రామగుండం సిపి రెమా రాజేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జిల్లాలోని రామగిరి పోలీస్ స్టేషన్ పరిధి జెఎన్‌టియుసి కాలేజీ, అలాగే మంచిర్యాల జిల్లాలో హైజా ఇంజనీరింగ్ ముల్కలలో నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరూ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నేడు ఉదయం 6గంటల నుంచి మరుసటి రోజు సోమవారం ఉదయం 6గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో 5 మంది కంటే ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడటం నిషేధమని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఒక కిలోమీటర్ రేడియస్ వరకు ప్రజలు గూమ్మిగూడవద్దని తెలిపారు. ఎవ్వరూ కూడా టపాసులు కాల్చరాదని, టపాసులు కాల్చడంనిషేధించబడిందని తెలిపారు. కౌంటింగ్ ప్రాంతం వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు భద్రత సిబ్బందికి చూపిస్తే కౌంటింగ్ కేంద్రానికి లోనికి ప్రవేశం ఉంటుందని తెలిపారు. ముబైల్ ఫోన్లు, అగ్గిపెట్టెలు, లైటర్ల వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్‌లోకి తీసుకెళ్లడానికి అవకాశం లేదని తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులు డిసెంబర్ 3న విజయోత్సవ ర్యాలీలు నిషేధమని తెలిపారు. విజయోత్సవ ర్యాలీల నిర్వహణకు సంబంధించి పోలీసు అధికారుల నుంచి రాత పూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ పోలీసులకు, రెవెన్యూ సిబ్బందికి, కౌంటింగ్ చేసే సిబ్బందికి సహకరించాలని, ఎవరైనా నియమ, నిబంధనలు పాటించకపోతే వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## జాతీయ స్థాయి డాడ్జ్ బాల్ పోటీలకు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ఎంపిక

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** యైటింక్లయిన్‌కాలనీలోని ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో తెలంగాణ డాడ్జ్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 2వ జూనియర్, సబ్ జూనియర్ పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన ఎండి.ఇమ్రాన్ (8వ తరగతి) జూనియర్ విభాగంలో బండి సాత్విక్ (8వ తరగతి)లు అద్భుత ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. అంతేగాక పలువురు విద్యార్థులు ప్రశంతా పత్రాలు పొందారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, కృషి చేసిన పిఇటి నవీన్‌ను అభినందిస్తూ, జాతీయ స్థాయిలో కూడా అద్భుతంగా రాణించి, పాఠశాల పేరును, మన రాష్ట్ర ఖ్యాతిని పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, పిఇటి స్రవంతి పాల్గొన్నారు.



# ఓట్ల లెక్కింపు ముగిసే వరకు కౌంటింగ్ కేంద్రాన్ని వదిలి వెళ్లకూడదు

**- కౌంటింగ్ అబ్జర్వర్ సిఆర్ ప్రసన్న కుమార్**






**కరీంనగర్ ప్రభాతవార్త:** ఓట్ల లెక్కింపులో ఉండే సిబ్బంది ఎవరు కూడా లెక్కింపు ముగిసే వరకు కౌంటింగ్ కేంద్రాన్ని వదిలి వెళ్లకూడదని కౌటింగ్ అబ్జర్వర్ సిఆర్ ప్రసన్న కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌లో పాల్గొనే అకౌంటింగ్ సూపర్‌వైజర్లు, మైక్రో అబ్జర్వర్లు, మాస్టర్ ట్రైనర్ల శిక్షణ కార్యక్రమంలో కౌంటింగ్ అబ్జర్వర్ సిఆర్ ప్రసన్న, ఎస్‌జె చౌడ, మనిష్ కుమార్ లోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కౌంటింగ్ హాల్‌లో మైక్రో అబ్జర్వర్లు ఉదయం 6 గంటలకు హాజరు కావాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోని ఎటువంటి సెల్‌ఫోన్ వంటి పరికరాలను తీసుకువెళ్లకూడదని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్‌ను ఏవిధంగా విజయవంతం చేశారో అదే విధంగా కౌంటింగ్‌ను కూడా విజయవంతం చేయాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్‌లను మొదటగా లెక్కించాలని, అనంతరం ఈవిఎంలోని ఓట్లను లెక్కించాలని సూచించారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, ఏవైనా సమస్యలు ఎదురైనట్లయితే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఎస్ఆర్ఆర్ కళాశాలలో కౌంటింగ్ ముగిసే వరకు సిబ్బంది ఎవరు కౌంటింగ్ కేంద్రాన్ని వదిలివెళ్లకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ కలెక్టర్ సదానందం, మార్కెటింగ్ అధికారి పద్మావతి, ఎల్డిఎం ఆంజనేయులు, డిఈఓ జనార్దన్‌రావు పాల్గొన్నారు.

# కౌంటింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం

**- పటిష్ట బందోబస్తు ఏర్పాటు**

**- సిసి కెమెరాల ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ నిర్వహణకు భద్రత పరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణకు పోలీస్ అధికారులు,సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సందర్బంగా స్థానిక పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో శాసనసభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి చేయవలసిన విధులపై బ్రీఫింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియను పటిష్టమైన ప్రణాళిక,క్రమశిక్షణతో పనిచేయడం వల్ల ఎలాంటి రీపోలింగ్ లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించామని దీనికి సహకరించిన అధికారులకు సిబ్బందిని ప్రత్యేకంగా ఉంటూ విధుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. విధుల్లో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా ప్రశాంతంగా ముగిసేలా నిబద్దతతో విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం కౌంటింగ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. ట్రాఫిక్ డైవర్షన్ పై అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ప్రభాకర్‌రావు, భీమ్‌రావు ,జనార్ధన్‌రెడ్డి, డిఎస్పీ వెంకట స్వామి, రవీంద్రరెడ్డి, సిఐలు,ఎస్సైలు,వివిధ జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గెలుపు ధీమాలో కాంగ్రెస్ నాయకులు

**మంథని - ప్రబాతవార్త**



మంథని అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నేడ జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్‌బాబు విజయం సాధిస్తాడనే ధీమాతోకాంగ్రెస్ నాయకులు ఉన్నారు. కౌంటింగ్ అనంతరం కాంగ్రెస్ శ్రేణులు తమ అభ్యర్థి శ్రీధర్‌బాబు ఘనవిజయం సాధిస్తాడని నమ్మకంతో ఉన్నారు. ఎన్నికల ప్రచారం నుండి మొదలు కొని కౌంటింగ్ వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గెలుప ధీమాలో ఉన్నారు. ఇదిలా ఉండగా తమ నాయకుడు శ్రీధర్ బాబును ముఖ్య మంత్రి పదవి వరించనున్నదని కాంగ్రెస్ నాయకులు బాహటకంగా చెప్పుకుంటున్నారు. పోలింగ్ అనంతరం కాంగ్రెస్ శిబిరంలో కార్యకర్తలు సంతోషంగా ఉండ టంతో పాటు విజయో త్సవాలను ఏవిధంగా జరుపుకోవాలి అని ప్రణాళికలు వేసుకుంటున్నారు. ఎన్నికల నోటిపికేషన్ నాటినుండి పోలింగ్ వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తమ అభ్యర్థి శ్రీధర్‌బాబు విజయం కోసం అంకిత బావంతో కష్టపడి పనిచేశారు. మంథని తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని ఇండియాటుడే పాటు అన్ని ప్రముఖ సర్వేలు ప్రకిటించటంతో పది సంవత్స రాల తరువాత మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే సంతోషంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. అదేవిధంగా తమ నాయకుడు శ్రీధర్‌బాబుకు ప్రభుత్వంలో మంచి స్థానం ఉంటుందని అవకాశం వస్తే ముఖ్యమంత్రి పదవి దక్కుతుందని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విజయోత్స వాల కోసం 24గంటలు వేచిచూడాల్సిందే.

# కాలుష్య రహిత దేశాన్ని నిర్మించాలి

**-డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి**

**-ఘనంగా జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

వాతావణంలో ఉన్న కాలుష్యాన్ని నివారించడంలో ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకొని కాలుష్య రహిత భారతదేశాన్ని నిర్మించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి కోరారు. జాతీయ కాలుష్య నియంత్రణ, కంప్యూటర్ లిట్రసీ డే పురస్కరించుకుని శనివారం గంబీరావుపేట మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో కాలుష్య నియంత్రణ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు పరిసరాలను పరి శుభ్రంగా ఉంచి కాలుష్యాన్ని నివారించాలన్నారు. అప్పుడే కాలుష్య రహిత భారతదేశంగా గుర్తించబడుతుందన్నారు. ప్రతీ ఒక్కరు కాలుష్య నివారణ నియంత్రణలో పాలుపంచుకోవాలన్నారు. కాలుష్య నివారణకు సంబంధించిన పోస్టర్లును విద్యార్థులు ప్రదర్శించారు. కాలుష్య నివారణ నియంత్రణపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా కంప్యూటర్ లిట్రసీ డేను ఘనంగా నిర్వహించారు. కంప్యూటర్ ప్రతీ ఒక్కరికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కంప్యూటర్ ద్వారా ఎప్పటికప్పుడు అప్‌డెట్ అవుతూ ఉజ్వల భవిష్యత్తును సంపాదించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ పిట్ల దాసు, ఎఎస్ఎస్ పీఓ ధర్మపురి, ఐక్యూఎసీ కో-ఆర్డినేటర్ శ్రీవల్లి, రసాయన శాస్త్ర విభాగ ప్రొఫెసర్ వాణి, అధ్యాపకులు శ్రావణ్‌కుమార్, బిక్షమయ్య, అంజనేయులు, శ్రీనివాస్, మనోహార్, కృష్ణప్రసాద్, రాజేష్, శైలజలతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






# ఆలయ నిర్మాణానికి విరాళం



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ 10వేల రూపాయలను ఆలయ కమిటీ వారికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నాయకులు విరాళం అందించిన దొడ్డ బాలాజీకి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# నేడు మద్యం దుకాణాలు బంద్

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల ఓట్లు లెక్కింపు సందర్భంగా మెట్‌పల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని అని న మద్యం దుకాణాలను నేడు మూసివేయాలని ఎక్సైజ్ సిఐ రాధ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో గల 25 మద్యం దుకాణాలను, 6 బార్లను, కల్లు దుకాణాలను మూసివేయాలన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయించినా, రవాణా చేసిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామ శివారులో ఈనెల 1న జరిగిన కారును ద్విచక్ర వాహనం ఢీ కొన్న ఘటనలో తీవ్రంగా గాయపడిన ద్విచక్ర వాహనదారుడు మొగిలిపేట గ్రామానికి చెందిన అలిశెట్టి చంద్రప్రకాష్(32) శనివారం మృతి చెందినట్లు మృతుడి కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు. మృతుడు ప్రకాష్ ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న సమయంలో కారు ఢీ కొట్టడంతో తీవ్ర గాయాల పాలుకాగా కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా...అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. కాగా మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప దీక్షాపరుడైన దామెర సత్యనారాయణ నివాసంలో అయ్యప్ప స్వామి పడిపూజ శనివారం గురుస్వామి ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గురుస్వామి సమక్షంలో అయ్యప్ప దీక్షాపరులు స్వామి వారికి ప్రత్యేక అభిషాకాలు, అర్చనలు నిర్వహించి వేదమంత్రోచ్చరణాల మధ్య పూజలు నిర్వహించారు. అయ్యప్ప భజనలతో కార్యక్రమం కొనసాగింది. ఈమేరకు గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష మాలధారణతో సంపూర్ణ ఆరోగ్యం, మానసికోల్లాసం, దైవచింతన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నాగేష్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, రాంప్రసాద్, దీక్షపరులు గడ్డం లక్పతిరెడ్డి, రవీంధర్, రాజేంధర్, బోమరెడ్డి రాజు, మల్లాపూర్ లక్ష్మారెడ్డి, నవీన్, శ్రీధర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవ పురస్కారానికి ఎంపికైన ఆర్ఎంపి కొంద్ర వేణు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల గ్రామ నివాసి అబ్బిడిపల్లి గ్రామంలో ఆర్ఎంపి వైద్య సేవలు అందిస్తున్న కొంద్ర వేణు సదాశయ ఫౌండేషన్ ఓదెల మండల కన్వీనర్ గా గత 9 సంవత్స రాలుగా నేత్ర అవయవ శరీర దానాలతో పాటు ఇతర అనేక సామాజిక సేవలను చేస్తున్నారు. ఈ కృషిని గుర్తించిన తెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ కొంద్ర వేణు ను సామాజిక సేవా రంగంలో జాతీయ సేవా పురస్కారం కు ఎంపిక చేసింది. ఈ పురస్కారం డిసెంబర్ 10 న బాలోత్స వ భవన్ విజయవాడలో అందజేయనున్నామని సంస్థ వ్యవస్థాపక చైర్మన్ పోలోజు రాజ్ కుమార్, జాతీయ కన్వీనర్లు డాక్టర్ రంగిశెట్టి రమేష్, డాక్టర్ వలబోజు మోహన్ రావు తెలిపారు. జాతీయ పురస్కారంకు ఎంపికైన డాక్టర్ వేణు కు సదాశయ ఫౌండేషన్ ముఖ్యులు శ్రావణ్ కుమార్, లింగమూర్తి, డాక్టర్ భీష్మాచారి, రమేష్, రామకృష్ణారెడ్డి, రాజిరెడ్డి, చంద్రమౌళి, రాజమౌళి, వాసు, పృథ్వీరాజ్, మల్లేశం, వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు, సంతోష్, నిఖిల్ అభినందనలు తెలిపారు.



# ఓటింగ్ శాతం పెంపుకు కృషి చేసిన సీనియర్ సిటిజన్స్‌కు సన్మానం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



సీనియర్ సిటిజన్స్ ఓటింగ్ శాతం పెంపుకు కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచనల మేరకు కృషి చేసిన తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులను జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో 80 ఏళ్ల పైబడిన అనారోగ్యంతో, నడువలేని వృద్దులకు ధరఖాస్తు చేసుకోవడంపై, 60 ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజెన్ల వోటింగ్ శాతం పెంపుకు జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలో అత్యధిక ఓటింగ్ శాతం పెంపుకు కృషి చేసిన సీనియర్ సిటిజన్స్ పట్టు శాలువాలు కప్పి, మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సులు నిర్వహణ, నడువ లేని, అనారోగ్యంతో బాధపడుతున్న వృద్దులకు ఇంటి నుంచే ఓటు హక్కు 100 శాతం కల్పించిన, పోలింగ్ రోజు వృద్దులకు వీల్‌చైర్‌తో పాటు దివ్యాం గులకు, యువతి, యువ కుల, మహిళల ప్రత్యేక పోలింగ్ బూత్‌లు సౌకర్యం, అన్ని వర్గాల వారు ఓటేసేందుకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు, రిటర్నింగ్ అధికారులకు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి తమ అసోసియేషన్ తరపున అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెలుముల ప్రకాష రావు, ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్, పి. హన్మంత్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్‌రావు, కొయ్యడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు విట్టల్, బొబ్బాటి కరుణ, రాజ్‌గోపాల్‌చారి, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, కార్యదర్శి గంగాధర్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, రాయికల్ అధ్యక్షుడు సాయగౌడ్, కార్యదర్శి సయ్యద్ రసూల్, మేడిపల్లి అధ్యక్షుడు వి. గోవర్ధన్‌రావు, కార్యదర్శి బురా నోద్దిన్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, సారంగాపూర్ అధ్యక్షుడు కె. గంగరెడ్డి, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పి. సతీష్‌రాజు, కార్యదర్శి మానాల కిషన్, ఇబ్రహీంపట్నం అధ్యక్షుడు వి. సుగుణాకర్‌రావు, జిల్లా, డివిజన్, మండల, గ్రామాల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిదులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్‌లో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పానుగంటి గంగాధర్ హాస్పిటల్‌లో ఉండగా వారి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గత నాలుగు రోజుల క్రితం నర్రా దేవయ్య అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్. వెంట గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, మాజీ ఎంపిటిసి గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మద్యం దుకాణాల మూసివేత

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆదివారం మెట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలో గల 5మండలాలు మెట్‌పల్లి, కోరుట్ల, కథలాపూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నంలో గల 25మద్యం దుకాణాలు, 6బార్లు, కల్లు దుకాణాలు మూసి వేయాలని ఎక్సైజ్ సీఐ రాధ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా మద్యం దుకాణాలు, బార్లు మూసివేయబడునని, అక్రమంగా మద్యం విక్రయించినా, రవాణా చేసినచో వారిప కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చిన్నారులకు ఆట వస్తువులు, క్రికెట్ కిట్టు అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



లియో క్లబ్ మల్టిపుల్ ప్రెసిడెంట్ లయన్ గుంటుక రవిరాజ్ జన్మదిన సందర్భంగా కోరుట్ల పట్టణంలోని మార్కండేయ వీధి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల కొరకు సుమారు 10వేల విలువ గల ఆట వస్తువులు, క్రికెట్ కిట్టు, ఇతరత్రా ఆట వస్తువులు తన స్వంతంగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో లియో క్లబ్ మల్టిపుల్ ప్రెసిడెంట్ గుంటుక రవిరాజ్, క్లబ్ కోశాధికారి కొండబత్తిని అనంతకృష్ణప్రసాద్, క్లబ్ నాయకులు మంచాల జగన్, గుంటుక మహేష్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధికి ఆర్టీసీ బస్సు

కోరుట్ల, ప్రభాతవార్త

శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం కోరుట్ల ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు నడపనుందని డిపో మేనేజర్ విజయ మాధురి తెలిపారు. పట్టణానికి చెందిన అయ్యప్ప స్వాములు రాచకొండ శ్రీనివాస్, ఆడెపు శంకర్‌లు ఆర్టీసీ బస్సును బుక్ చేసుకున్నట్లు తెలిపారు. 36సీట్లు గల సూపర్ లగ్జరీ సర్వీసును శబరిమల యాత్ర కోసం బస్సును బుక్ చేసుకున్నారని, సురక్షితమైన ప్రయాణం కోసం అయ్యప్ప దీక్షాపరులు ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకొని సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జిపి. సింగ్, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్, మెకానిక్ పండిత్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ యువజన ఉపాధ్యక్షునిగా విజయ్

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం పట్టణ ఉపాధ్యక్షునిగా పట్టణానికి చెందిన జంగిలి విజయ్‌ను నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. నూతనంగా నియామకమైన విజయ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు అనిల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## లారీ బోల్తాపడడంతో ఒకరికి తీవ్ర గాయాలు

ధర్మపురి, ప్రభాతవార్త :



బుగ్గారం మండలం నుండి ధర్మపురి వైపుకు వరిధాన్యం లోడుతో వస్తున్న లారీ అక్కాయిగుట్ట మలుపు వద్ద అదుపుతప్పి బోల్తాపడడంతో లారీలో ఉన్న ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మరి బస్తాలను లారీలో లోడ్ చేసుకొని ధర్మపురిలోని ఓ రైస్‌మిల్‌కు తరలించేందుకు వస్తుండగా మూలమలుపు వద్ద అదుపు తప్పి పడిపోయింది. లారీలో ఎడమవైపు కూర్చున్న షేక్ రజల్ అనే వ్యక్తి కాలు విరిగి నుజ్జునుజ్జు అయ్యింది.

## ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టివి బహుకరణ

ధర్మపురి, ప్రభాతవార్త :



కుమారుని పుట్టినరోజు సందర్భంగా ఏదైనా ఒక మంచిపని చేయాలని భావించిన ఓ ఎన్నారై ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టివి బహుకరించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురికి చెందిన అప్పాల ప్రమోద్ తన కుమారుడు మహాంశ్ పుట్టినరోజు సందర్భంగా ధర్మపురి మండలం కమలాకర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు రూ. 25 వేలు విలువ చేసే స్మార్ట్ టివిని శనివారం బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డి, గ్రామసర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు గణేష్, రేణుక, హరీష్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల లెక్కింపు పరిశీలకులు డా. బిడ్యానంద్‌సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



ఎన్నికల లెక్కింపు పరిశీలకులు డా. బిడ్యానంద్ సింగ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్.

# జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం

**- కౌంటింగ్ సెంటర్ వద్ద మూడెంచేలా భద్రత ఏర్పాట్లు**
**- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 02, ప్రభాతవార్త ః





రాజన్న సిరిసిల్ల జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తంగళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వేదికగా సిరిసిల్ల, వేములవాడ నియోజక వర్గాలకు సంబందించి ఓట్ల లెక్కింపు ఆదివారం చేపట్టనున్నారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. సాయంత్రానికి పూర్తి పలితాలు వెలువడనున్నాయి. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద కేంద్ర పోలీస్ బలగాలతో మూడంచల విదానంతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఎలాంటి సంఘటనలు జరగకుండ కేంద్ర బలగాలు, ఆర్మ్‌డ్ రిజర్వ్ బలగాలు, స్థానిక పోలీస్ బలగాలతో భద్రత చర్యలు తీసుకుంటున్నారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుంది. లెక్కింపు కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున నలుగురు కానీ అంతకుంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా తిరగవద్దని పార్టీ జెండాలు, పార్టీ కండువాలు, గుర్తులు, ప్లకార్డ్సు ప్రదర్శించవద్దని, మైకులు, దర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులకు అనుమతి లేదు. రెండు నియోజకవర్గాలకు అదే పాఠశాలలో వేరు వేరుగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో నియోజకవర్గంలో 14 ప్లస్ 1 చొప్పున టేబుళ్ల ఏర్పాటు చేస్తున్నారు. ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు లెక్కించనున్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబందించి వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంకు 3 టేబుళ్ల ఏర్పాటు చేసి ఒకే రౌండ్‌లో లెక్కింపు పూర్తి చేస్తారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంకు 4 టేబుళ్ల ఏర్పాటు చేసి ఒకే రౌండ్‌లో లెక్కింపు పూర్తి చేయనున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాలులో 14 టేబుళ్లను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి టేబుల్ వద్దకౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 21 రౌండ్లు, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో 19 రౌండ్లలో ఈవిఎంలలోని ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి చేస్తారు. ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద స్థానిక పోలీసులు, ఆర్మ్‌డ్ రిజర్వ్, కేంద్ర బలగాలతో బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ అనుమతి ఉన్న వారికే స్ట్రాంగ్ రూంలలోకి అనుమతి ఇస్తున్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద 24 గంటల పాటు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్‌లు పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబందనల మేరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టేందుకు సర్వం సిద్దంగా ఉండలన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల కొరకై స్పెషల్ డ్రైవ్ పొడిగింపు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్,ఓపెన్ ఇంటర్ చేయుటకు తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ చేపట్టింది.ఈ స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ డిసెంబర్ 11 వరకు పొదగించనైనది అని స్టేట్ తెలంగాణ ఓపెన్ స్కూల్ డైరెక్టర్ శ్రీహరి ఆదేశాల ప్రకారం,ఆసక్తిగల ఓపెన్ టెన్త్,ఓపెన్ ఇంటర్ చేయదలచిన వారు,చదువు మధ్యలో మానివేసిన వారు వివిధ రకాల వృత్తులతో ఉన్నవారు ఓపెన్ టెన్త్ చేయవచ్చునని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ నాగేశ్వరరావు,తపోవన్ హైస్కూల్ జగిత్యాల,ఏఐ కో ఆర్డినేటర్ అనుమల్ల శ్యామ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.వివరాలకు 9849266786ను వెంటనే సంప్రదించండి.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ గన్‌మెన్ సాజిద్ మామ మహమ్మద్ కాసిం అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.అమీనాబాద్ వార్డు ముఖ్య నాయకులు యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.జగిత్యాల పట్టణంలోని 41వ వార్డుకు చెందిన అరవపెల్లి నాగయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే సంజయకుమార్.వెంట స్థానిక వార్డు ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.



## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మండలంలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయడం జరుగుతుంది.మండలంలో శనివారం పొలాస,వెల్దుర్తి,నర్సింగాపూర్, అంతర్గాం,కల్లెడ,జాబితాపూర్,ధర్మారం,మోతె తదితర కేంద్రాలను సందర్శించడం జరిగింది.అంతర్గాం ఐకెపి కేంద్రాన్ని పూర్తిస్థాయిలో ముగించడం జరిగిందని మండలంలో ఇప్పటి వరకు రెండు కేంద్రాలు వంజరిపల్లి,అంతర్గాం పూర్తి చేయడం జరిగిందని,మిగితా కేంద్రాలు కూడా జిల్లా అధికారుల సహకారంతో త్వరితగతిన ముగించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని,రైతుల సహాకారం,ఇతర శాఖల అధికారుల సహకారంతో కొనుగోళ్లు వేగవంతం చేయడం జరుగుతుంది.రూరల్ మండలంలో 17 కొనుగోళ్ల కేంద్రాల్లో 69555 క్వింటాళ్లు,అర్బన్ మండలాల్లో 5 కేంద్రాల ద్వారా 15570 క్వింటాళ్లు కొనుగోళ్లు చేయడం జరిగింది.ఎపియం వి.గంగాధర్,సిసిలు మరియ,రవీంధర్,మంగ, గంగారాం,విద్యాసాగర్,ఆయా కొనుగోలు కేంద్రాల విఓఏలు,నిర్వాహకులు, రైతులు తదితరులు ఉన్నారు.

## దేవునిపల్లి లక్ష్మినర్సింహ స్వామి జాతరలో గాయత్రి ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలోని స్థానిక గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శనివారం జరిగిన దేవునిపల్లి లక్ష్మినర్సింహ స్వామి జాతరలో సేవలు అందించారు. పోలీసు శాఖ వారికి సహయకరంగా ఉంటూ భక్తులను అప్రమత్తం చేయడం, క్యూలైన్లు నిర్వహించడం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రక్షణ చర్యలతోపాటు పలు రకాల సేవలు అందించారు. నరసింహ స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు కూడా విద్యార్థుల సేవలు అభినందించారు. బసంతనగర్ ఎస్ఐ



వెంకటేష్, కళా శాల అధినేత అల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.ఎ.సమద్, అధ్యాపక బృందం విద్యార్థుల సేవలను అభినందించారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన ముత్యం శంకరమ్మ కుటుంబానికి శనివారం రామగిరి సేవా సమితి సభ్యులు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు.నిరుపేద కుటుంబానికి చెందిన శంకరమ్మ బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టడంతో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.శంకరమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుకున్న రామగిరి సేవా సమితి సభ్యులు ఆర్థిక సహాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ సభ్యులు గంట వెంకట రమణారెడ్డి,సేవా సమితి సభ్యులు రాచకొండ శంకర్,అనవేని శ్రీనివాస్,కన్నూరి శ్రీనివాస్,కాట శంకర్,రాజెందర్,పడాల మొగిలి,మామిడి హరిష్,బానుక అంజి తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి టీఎన్జీవో యూనిట్ అధ్యక్షులు ముదాం రవి మృతికి సంతాపం తెలిపిన టిఎన్జీవో జిల్లా ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



గత రెండు రోజుల క్రితం మెట్‌పల్లి యూనిట్ అధ్యక్షులుగా పనిచేసిన ముదం రవి అనారోగ్య కారణంగా మృతి చెందిన సందర్భంగా జగిత్యాల టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు బోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల టిఎన్జీవో భవన్‌లో ఉద్యోగులు ముదం రవి మృతికి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు బోగ శశిధర్,ట్రెసా జిల్లా అధ్యక్షులు యండి వకీల్ మాట్లాడుతూ టిఎన్జీవో సంఘంలో ముదాం రవి చేసిన సేవలు ఉద్యోగులందరితో వారి యొక్క సాన్నిహిత్యం గుర్తు చేసుకొని వారికి శ్రద్ధాంజలి ఘటించి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు అమరేంధర్‌రెడ్డి,శ్రీనివాస్‌స్వామి,మధుకర్,పవన్,తిరుపతి,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చంద్రయ్య పాల్గొన్నారు.

# కౌంటింగ్ నిర్వాహణ ప్రశాంతంగా నిర్వహించాలి

**- కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

**రామగిరి-ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం రామగిరి మండల కేంద్రం లోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వాహణపై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్,కౌంటింగ్ పరిశీలకులు రామగుండం రాజేష్ సింగ్ రానా,మంథని సి.పి. పటేల్,పెద్దపల్లి సీ.ఎన్ శ్రీధర లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 3న ఉదయం 8గంటలకు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల బ్లాక్ 2 నందు జిల్లాలోని పెద్దపల్లి,మంథని,రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాల్లో 14 కౌంటింగ్ టేబుల్,ఒక పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్‌వైజర్,కౌంటింగ్ అసిస్టెంట్,మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారని,ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 రిజర్వ్ బృందాలు,3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియ సమయంలో ఫారం 13ఏ ఎట్టి పరిస్థితుల్లో బయటకి రావద్దని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చివరి రౌండ్ లెక్కింపు ప్రారంభానికి ముందు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.స్ట్రాంగ్ రూం నుంచి కౌంటింగ్ హాల్ కు ముందస్తుగా కంట్రోల్ యూనిట్ లను హమాలీలు తీసుకువస్తారని,ప్రతి రెండు టేబుళ్ళకు ఒక హమాలీ ఉంటారని,వారికి డ్రెస్ కోడ్ ఉంటుందని,ప్రతి టేబుల్ వద్ద వారికి కేటాయించిన కంట్రోల్ యూనిట్లు మాత్రమే చెక్ చేసి కౌంటింగ్ చేయాలని అన్నారు.కంట్రోల్ యూనిట్ లెక్కింపు ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్ లో నమోదైనా మొత్తం ఓట్లు,ఫారం 17సి నందు నమోదైనా ఓట్లు సరి చూసుకోవాలని,తెడా వస్తే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్ ను రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కంట్రోల్ యూనిట్లో క్లాక్ ఎర్రర్ వస్తే కొత్త బ్యాటరీ వేసి ఆన్ చేయాలని, అప్పటికి క్లాక్ ఎర్రర్ వస్తే రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని,కంట్రోల్ యూనిట్ లో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని అన్నారు.కంట్రోల్ యూనిట్ లో నమోదైనా మొత్తం ఓట్లు,ఫారం 17సి నందు నమోదైనా ఓట్లు ట్యాలీ చేసుకోని రిజల్ట్ బటన్ ప్రెస్




చేయాలని,కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని,14 టేబుల్ వద్ద కౌంటింగ్ పూర్తయిన తర్వాత,ఆ రౌండ్ వివరాలు రిటర్నింగ్ అధికారి వెల్లడించిన తర్వాత మాత్రమే తదుపరి రౌండ్ కౌంటింగ్ ప్రారంబించాలని కలెక్టర్ తెలిపారు.కంట్రోల్ యూనిట్ ల ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత వివి ప్యాట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని,వివి ప్యాట్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు,సిబ్బంది నిబంధనలను గుర్తుంచుకోవాలని,ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, కౌంటింగ్ హాల్లో అదికారులు,సిబ్బంది మౌనంగా ఉండాలని, ప్రశాంతంగా వ్యవహరించాలని,ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికి ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందిగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోలానికి గురి కావద్దని అన్నారు.వివిప్యాట్ స్లిప్పుల లెక్కింపు అప్రమత్తంగా చేయాలని,అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆ స్లిప్పులను బ్లాక్ కవర్ లలో భద్రపర్చి సీల్ చేయాలని,ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని,ప్రక్రియ మొత్తం వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ సూచించారు.కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లెదని,కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,రామగుండం రిటర్నింగ్ అధికారి జే.అరుణశ్రీ,అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్యామ్ ప్రసాద్ లాల్,పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి.హెచ్. మధుమోహన్, మంథని రిటర్నింగ్ అధికారి హనుమానాయక్,మంథని ఆర్డిఓ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి తూము రవిందర్,కౌంటింగ్ అదికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఇద్దరు మావోయిస్టు సభ్యుల అరెస్ట్

మొదటి పేజి తరువాయి..

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారి అరెస్ట్ వివరాలను పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ శనివారం వెల్లడించారు. ఇందారం గ్రామంలో గల ఒక ఇంట్లో నిషేధిత సిపిఐ (మావోయిస్టు) పార్టీ టెక్నికల్ డిపార్ట్‌మెంట్, సెంట్రల్ టెక్నికల్ టీం క్యాడర్ సభ్యులు ఇద్దరు డి.గంగాధర్ రావు, అతని భార్య భవానీలు ఉన్నారనే పక్కా సమాచారం మేరకు కమీషనరేట్ ప్రత్యేక బృందం ఆ ఇంటిలో తనిఖీ చేసి ఆ ఇద్దరిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు సిపి వివరించారు. పట్టుబడ్డ డి.గంగాధర్ రావు అలియాస్ నర్సన్న, అలియాస్ బక్కన్న, అలియాస్ వెంగో దాదా, డివిసిఎం సిపిఐఎం డికెఎస్‌ఐసి-సిపిఐ మావోస్టు పార్టీ సభ్యురాలు భవానీ అలియాస్ సుజాత, అలియాస్ శ్యామలగా తెలియజేస్తూ, వీరు ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, డెల్టా గన్నవరం మండలం నరేంద్ర పురం గ్రామానికి చెందిన వారని, ప్రస్తుతం జైపూర్ మండలం ఇందారంలో నివాముంటున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి జాలంపల్లి బక్కయ్య పేరు మీదనున్న ఆధార్, పాన్ కార్డులు, జాలంపల్లి లక్ష్మి పేరు మీద ఉన్న ఆధార్, పాన్ కార్డులు, ఎస్‌బిఐ బ్యాంక్ పాస్ బుక్, ఎస్‌బిఐ ఎటిఎం కార్డు, ఒక ముబైల్ ఫోన్, 6 మెమోరీ కార్డులు, ఒక ట్యాబ్, రెండు పెన్ డ్రైవ్‌లు, ఒక పాకెట్ డైరీ, ఒక పెన్, రెండవ సెషన్ రిజల్యూషన్‌లు జూన్ 2021 11 పేపర్లు, తెలంగాణ రాష్ట్ర రెండవ ప్లీనరీ తీర్మాణాలు డిసెంబర్ 2019 (8) పేపర్లు, తెలంగాణ రాష్ట్ర కమిటీ సిపిఐ మావోయిస్టు జూన్ 2017 ఆరవ సెషన్ (6) పేపర్లు, అదేవిధంగా 1,57,900 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డి.గంగాధర రావు ఇందారం గ్రామంలో ఉంటూ నిషేధిత సిపిఐ (మావోయిస్టు) పార్టీ సాంకేతిక విభాగంలో కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నాడని, అతను 1969లో వైజాగ్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ చదివాడని, అతను భవానిని వివాహం చేసుకునా న్నడని, వారికి ఒక కుమార్తె ఉందని తెలిపారు. 1972లో జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లి హైదరాబాద్‌లోని అస్బెస్టాస్ తయారీ ప్రైవేట్ కంపెనీలో చేరి 1980 వరకు ఆ కంపెనీలో పని చేశాడని తెలిపారు. అక్కడ మావోయిస్టు పార్టీ సిటీ కమిటీ ఆర్గనైజర్ విశ్వం అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి, మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుయ్యాడని తెలిపారు. 1980లో మావోయిస్టు పార్టీలో చేరాడని తెలిపారు. తరువాత మావోయిస్టు పార్టీ యూజిలో చేరాడని, 2000 సంవత్సరంలో కేంద్ర కమిటీ ఆయనకు సాంకేతిక విభాగం బాధ్యతలు అప్పగించిందని, అందులో అతను ఆయుధాలు, పేలుడు పదార్థాల తయారీ దారునిగా పని చేశాడని తెలిపారు. పది నెలల క్రితం కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న ఆదేశాల మేరకు ఆయన తన



సతీమణి భవానీ సిపిఐ మావోయిస్టు పార్టీ అభివృద్ధి కోసం మావోయిస్టు పార్టీ అర్బన్ నెట్ వర్క్ పార్టీని బలోపేతం చేయడం కోసం, పార్టీ నిధుల కోసం, పార్టీలోని యువతను పెద్ద సంఖ్యలో ప్రేరేపించడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇతర ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటానికి మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారంకు వచ్చారని తెలిపారు. అనుమానం రాకుండా ఉండేందుకు జాలంపల్లి బక్కయ్య, జాలంపల్లి లక్ష్మి పేర్లతో నకిలీ ఆధార్ కార్డులు, పాన్ కార్డులు తయారు చేసి, ఆ పేర్లతో ఇందారంలో స్థలం కొనుగోలు చేసి, చిన్న ఇల్లు నిర్మించుకున్నారని తెలిపారు. అప్పుడప్పుడు, వారు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన సిరొంచ వెళ్లి మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు చంద్రన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు భాస్కర్, బండి ప్రకాష్, బడే చొక్కారావు, ఎ.దామోదర్‌లతో కలిసి పార్టీ సమావేశాలకు హాజరవుతారని తెలిపారు. తెలంగాణ, ఒరిస్సా, ఛత్తీస్గడ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో గత రెండు మూడు సంవత్సరాలుగా తిరుగుతూ మావోయిస్టు కార్యకలాపాలు చేయడం జరిగిందని, గత కొద్ది నెలల క్రితం ఇందారం గ్రామానికి రావడం జరిగిందని తెలిపారు. ఇతనికి సహాయం చేసిన మావోయిస్టు సానుభూతి పరుడైన కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేటకు చెందిన చిప్పకుర్తి శ్రీనివాస్ ప్రస్తుతం పరారీలో ఉఆన్నడని, అతని కోసం ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే పట్టుకుంటామని సిపి రెమా రాజేశ్వరీ అన్నారు. పట్టుబడిన వీరిపై జైపూర్ పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని తెలిపారు.



# శాసనసభ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి

**- వీఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో పూర్తైన ఏర్పాట్లు**

**- జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ భాష**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల,కోరుట్ల,ధర్మపురి నియోజకవర్గాల శాసనసభ ఓట్ల లెక్కింపు ఆదివారం జరగనుండగా విఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ బాష ఒక ప్రకటనలో వెల్లడించారు.సంబంధిత అధికార యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి గావించారని తెలిపారు.ఈవిఎం లెక్కింపు కేంద్రమైన విఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో పూర్తిస్థాయిలో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.ఆదివారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌ను, అత్యవసర సర్వీసుల వారి ఓట్లను లెక్కిస్తారని, జగిత్యాల నియోజకవర్గంలో 1,143,కోరుట్లలో 1,121,ధర్మపురిలో 807 పోస్టల్ బ్యాలెట్లు నమోదయ్యాయని తెలిపారు.అత్యవసర సర్వీసులకు సంబంధించిన ఓట్లు జగిత్యాలలో 23,ధర్మపురిలో 9 పోలయ్యాయి.వృద్దులు,దివ్యాంగులకు సంబంధించిన ఓట్లు 1,121 ఓట్లు పోలయ్యాయని తెలిపారు.పోస్టల్,అత్యవసర విభాగాల ఓట్ల లెక్కింపు అనంతరం ఈవిఎంల ఓట్లు లెక్కింపు ప్రారంభిస్తారని తెలిపారు.ప్రతి నియోజకవర్గానికి వేరువేరుగా లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఒక్కో కేంద్రంలో 14 టెబుళ్లు ఏర్పాటు చేశారు.జగిత్యాల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 19 రౌండ్లలో పూర్తవుతుంది.కోరుట్ల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 19 రౌండ్లలో పోలింగ్ కేంద్రాల ఓట్ల లెక్కింపు జరుగుతుంది.ధర్మపురి నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 20 రౌండ్లలో జరుగుతుంది.ప్రతి నియోజకవర్గానికి 25 మంది మైక్రో అబ్జర్వర్లు,25 మంది సూపర్వైజర్లు,25 మంది సహాయకులు,150 మంది సిబ్బంది ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో విధులకు నియమించడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే ప్రతి నియోజకవర్గానికి పోస్టల్ బ్యాలెట్లు లెక్కించడానికి 3 టేబుల్స్ ఏర్పాటు చేయడంతో పాటుగా ఈటిపిబిఎస్ ఒకటి చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అంతే కాకుండా ఎన్నికల పరిశీలకులు,పోటీ చేసిన అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎంల భద్రతను కట్టుదిట్టంగా భద్రపరచడం జరిగిందని,కౌంటింగ్ సంబంధించి వారికి అవసరమైన అన్ని సూచనలు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారిని,కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా

# 144 సెక్షన్ అమలు

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్**



**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు డిసెంబర్ 3వ తేదీ ఆదివారం జరగనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేలా తీసుకునేటువంటి ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా 144 సెక్షన్ ఆఫ్ సిఆర్‌పిసి అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు ఆదివారం ఉదయం 6 గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఐదుగురికి మించి గుమికూడదరాదని తెలిపారు. ఏదైనా చట్టపరిధిఓలని కారణం చేత, సమావేశ పడవలసిన అవసరం ఏర్పడితే సంబంధిత అధికారి ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలిపారు. పై ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.